www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

మంగళవారం

01 జూలై 2025



## గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కలంజ్యోతి, హైదరాబాద్ : గుడిసెలు లేని తెలంగాణే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో పేదలు కన్న కలలను సాకారం చేస్తామన్నారు. సోమవారం హైదరాబాద్ లో హౌజింగ్ అధికారులతో మంత్రి ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా

మిగతా 2 లో


## పాశమైలారం పారిశ్రామిక వాడలో

# భారీ పేలుడు

### కెమికల్స్ ఫ్యాక్టరీలో పేలిన రియాక్టర్







2 లో

- 13కు చేరిన మృతుల సంఖ్య, 12 మంది పరిస్థితి విషమం
- తీవ్ర గాయాలతో బయటపడిన 30 మంది కార్మికులు
- చందానగర్, ఇస్నాపూర్ ఆస్పత్రులకు క్షతగాత్రుల తరలింపు
- ప్రధాని మోదీ ప్రగాఢ సంతాపం
- ఘటనపై ప్రభుత్వ కమిటీ ఏర్పాటు : సీఎం రేవంత్ రెడ్డి




## ఇకపై ఆర్టీసీలో

# డిజిటల్ పేమెంట్స్

- మంత్రి పొన్నం ప్రభాకర్
- యూపీఐ ద్వారా టికెట్ లావాదేవీలు

5 లో



# దంచికొట్టిన వాన

- రానున్న మూడు రోజులు భారీ వర్షాలు
- హెచ్చరించిన వాతావరణ విభాగం!
- ఈ మూడు జిల్లాలకు ఎల్లో అలర్ట్
- హైదరాబాద్ కుండపోత
- భారీగా ట్రాఫిక్ జామ్
- ఇబ్బందిపడిన వాహనదారులు

**కలంజ్యోతి, హైదరాబాద్:** తెలంగాణలో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఐఎండీ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ మేరకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,

మిగతా 2 లో



# దంచికొట్టిన వాన

▸▸ మొదటిపేజీ తరువాయి

రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది.పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం.. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. ఇక గడిచిన 24 గంటల్లో కుమ్రంభీం, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జయశంకర్, సిద్దిపేట, వరంగల్, ములుగు, జనగాం, ఖమ్మం, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

**భారీ వర్షం..**

సోమవారం హైదరాబాద్ లోని అల్వాల్, తిరుమలగిరి, బొల్లారం, మల్కాజిగిరి, నేరేడుమెట్లు, రాజేంద్రనగర్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే, వికారాబాద్ జిల్లా, శంషాబాద్ పరిసరాలు, అత్తాపూర్, బండ్లగూడ, నార్సింగీ, ఆరాంఘర్ ప్రాంతాలు ఓ మోస్తరు వర్షం కురిసింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం, జీడిమెట్లలో ఓ మాదిరిగా వర్షం కురిసింది. ఇక మేడ్చల్ జిల్లా కీసర, కాప్రా, నాగారం, దమ్మాయిగూడ, జవహర్‌నగర్, కుషాయిగూడ ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. ఎస్ఆర్ నగర్, అమీర్ పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మేట్ ప్రాంతాల్లోనూ వర్షం భారీగా పడింది. దీంతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు.

# గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యం

▸▸ మొదటిపేజీ తరువాయి

నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని చెప్పారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా రూ.5 లక్షలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామన్నారు. ఇందులో 1.23 లక్ష ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్ధిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు.





# పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ పేలుడు

**కలంజ్యోతి, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 13 మంది కార్మికులు మరణించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 90 మంది ఉన్నారని, 22 మంది కార్మికులు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఆయన ప్రమాద స్థలిని పరిశీలించారు. భవనం శిథిలాలు తొలగిస్తేనే ఎంతమంది బాధితులున్నారో తెలుస్తుందన్నారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న బిల్డింగ్ కూలిపోయింది. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురి ఫోన్లు పని చేయకపోవడంతో వారి కుటుంబసభ్యులు ఆందోళనకు గురవుతున్నారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చందానగర్, ఇస్నాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాగా ఘటనా స్థలికి మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకట స్వామి చేరుకున్నారు. ఘటనాస్థలిని పరిశీలించి ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రమాదానికి కారణాలు..**

జిల్లాలోని పఠాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో ప్రమాదానికి అసలు కారణం ఏంటో తేల్చారు అధికారులు.

> **తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50,000 ఎక్స్‌గ్రేషియా అందిస్తాం**
>
> **– ప్రధాని మోదీ**

ఈ ప్రమాదం రియాక్టర్ పేలడం వల్ల కాదని.. వేడి గాలి అధిక ఒత్తిడి వల్లే భారీ పేలుడు సంభవించిందని నిర్ధారించారు. పరిశ్రమలో మైక్రో సెల్యులస్ పౌడర్ తయారు చేస్తున్న క్రమంలో బాయిలర్ నుంచి వచ్చే వేడి గాలికి పైప్ లైన్ వ్యవస్థలో ఆటంకాలు ఏర్పడినప్పుడు పేలుడు సంభవించినట్లు తెలిపారు. వేడి గాలి తాకిడికి భవనం కుప్పకూలిందన్నారు. పేలుడు ధాటికి గోడలు బద్దలై పరిశ్రమలోకి వస్తున్న ప్లాంట్ ఇన్‌చార్జ్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. భవన శకలాలు చుట్టుపక్కల పరిశ్రమలోకి దూసుకెళ్లాయన్నారు. పరిశ్రమలో రియాక్టర్లు భద్రంగానే ఉన్నట్లు అధికారులు తేల్చారు.

**ఫైర్ డీజీ నాగిరెడ్డి వివరణ**

అలాగే ఈ ప్రమాదంపై ఫైర్ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి పరిశ్రమలో ఉదయం 9:38 గంటలకు బ్లాస్టింగ్ జరిగిందన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైజ్ సెల్యులోజ్ అనే మెటీరియల్ తయారు చేస్తారన్నారు. డ్రయింగ్ యూనిట్, ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు పరిశ్రమలో ప్రధానంగా ఉంటాయని తెలిపారు. ఈ రెండు యూనిట్‌లలో ఏదో ఒక చోట సమస్య వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో ఉన్న కార్మికుల సంఖ్యపై స్పష్టత లేదన్నారు. 35 మంది కార్మికులు క్షతగాత్రులు అయ్యారని.. 12 మంది చనిపోయారని వెల్లడించారు. సమాచరం అందిన నిమిషం లోపే ప్రమాద స్థలికి చేరుకున్నామని.. సాయంత్రం వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుందని ఫైర్ డీజీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

**ప్రముఖుల సంతాపం..**

పాశమైలారం ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు పరిహారం, మెరుగైన వైద్యసహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిచాలని కోరారు.

**పాశమైలారం ప్రమాద ఘటన.. ప్రభుత్వ కమిటీ ఏర్పాటు**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది.

మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

కలంజ్యోతి
3
మంగళవారం 01.07.2025 General News





# మెగా జాబ్ మేళా విజయవంతం

## 1000 ఉద్యోగాలకు 2000 మంది నిరుద్యోగులు హాజరు

**కలం జ్యోతి నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని సాయి కృష్ణ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. దీంతో పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ జాబ్ మేళా విజయవంతం అయ్యింది. నర్సాపూర్ నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సైతం నిరుద్యోగులు భారీ ఎత్తున జాబ్ మేళాకు తరలివచ్చారు. వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన జాబ్ మేళాకు రెండువేల మంది నిరుద్యోగులు హాజరయ్యి. రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.60.కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొనగా ఇందులో కాగ్నిజెంట్. టెక్ మహీంద్రా. వంటి కంపెనీలతోపాటు వివిధ కంపెనీల ప్రతినిధులు 500 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఎంపికయ్యారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన పలువురికి ఆవుల రాజు రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని అన్నారు. నిరుద్యోగ యువతీ యువత కోసం పొలిటికల్ స్ట్రాటజిస్ట్ యూత్ మోటివేటర్ అజయ్ మారుతి రావు ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రాణాలికను సిద్ధం చేశామని ఈ సందర్భంగా తెలిపారు. మూడు నాలుగు రోజుల్లో మరో వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగ పత్రాలు అందిస్తామన్నారు. ఈ జాబ్ మేళాకు అటు ప్రజల నుండి ఇటు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించిందని రాబోయే మూడున్నర ఏళ్లలో నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు 20వేల ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులకు వారి తల్లిదండ్రులకు ఉచిత భోజన వసతి కల్పించడంపట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా జాబ్ మేళాలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అన్ని విధాల వసతులతోపాటు సహాయ సహకారాలు అందించారని పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో.మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం. పిఎసిఎస్ డైరెక్టర్ మాచునూరి రాజు యాదవ్.నాయకులు. ఉదయ్ కుమార్. మణిదీప్. గుర్రాల అశోక్. దావుద్. ఇలియాస్ ఖాన్. స్వరూప. నరేందర్ రెడ్డి. నవీన్ గుప్తా. వెంకటరామిరెడ్డి. జ్యోతి సురేష్ నాయక్. కుమ్మరి నాగేష్. సుధీర్ రెడ్డి. హరీష్ వర్ధన్. అజ్మత్. రిజ్వాన్. సాగర్. మల్లేష్ గౌడ్. ఆంజనేయులు. సురేందర్ రెడ్డి. అజీజ్. వివిధ కంపెనీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై దాడులను అరికట్టాలి

**-కలెక్టర్ కు టీయూడబ్ల్యూజే (హెచ్ 143), తెంజు ఆధ్వర్యంలో వినతి**

రాష్ట్రంలో మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు దుండగులు దాడి చేయడాన్నీ వారు తీవ్రంగా ఖండించారు. మీడియా కార్యాలయం పై దాడులు చేసి ధ్వంసం చేయడమే కాకుండా ఉద్యోగులు సిబ్బందిపై చేయి చేసుకోవడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాపై దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. అదే విధంగా రాష్ట్రంలో మీడియాపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగితే చట్టం ప్రకారం వెళ్లాలి తప్ప దాడులకు పూను కోవడం తగదని ఆయా సంఘాల నాయకులు అన్నారు.

### ఎస్బీఐ అధ్వర్యంలో నేడు జిల్లావ్యాప్తంగా

# సేవా కార్యక్రమాలు

## లీడ్ జిల్లా మేనేజర్ రామ్ గోపాల్



**కలంజ్యోతి, నిర్మల్:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి జూలై 1 నాటికి 70 ఏళ్ళు అవుతున్న సందర్భంగా జిల్లాలోని 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారంభమైన సంస్థ, 1955 జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి, దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు. వినియోగదారులకు సురక్షితంగా, వేగవంతంగా, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్యూర్ బ్యాంకింగ్, నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అనాథాశ్రమాలకు అవసరమైన వస్తు సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సామగ్రి సరఫరా వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్ గోపాల్ పేర్కొన్నారు.



# మీడియా సంస్థలపై దాడి తగదు

- **భావ ప్రకటన స్వేచ్ఛ అణచివేత చర్యలు దారుణం**
- **జూన్ 8న జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేయాలి**
- **టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

**కలంజ్యోతి, నాగర్ కర్నూలు :** మీడియా సంస్థలపై దాడి తగదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం డివిజన్ అధ్యక్షుడు సందు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన టీయూడబ్ల్యూజె(ఐజేయూ) నాగర్ కర్నూల్ డివిజన్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడి చేయడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించివేసే ప్రయత్నం విచారకరమన్నారు. వార్తా సంస్థల కథనాలపై స్పందించి దాడులకు పాల్పడే సంస్కృతి సరికాదన్నారు. సంఘటనను తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడ్డ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుగా, కవి, రచయితగా జీవనం కొనసాగించిన జర్నలిస్టు స్వేచ్ఛ అకాల మరణం తీరానిలోటు అన్నారు. ఆమె మృతి పట్ల మౌనం పాటించి జర్నలిస్టులు సంతాపం తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) కట్టుబడి ఉన్నదన్నారు. సమిష్టిగా పని చేసి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కోకన్వీనర్ ఎం.రాములు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల శ్యాంసుందర్, సీనియర్ నాయకులు విజయ్ కుమార్, కందికొండ మోహన్, పి.వెంకటస్వామి, మాధవరెడ్డి, కిషోర్, పంగిడి చెర్వు వెంకటస్వామి, అవుట వెంకటస్వామి, సీనియర్ జర్నలిస్టులు ప్రహ్లాద్, వెంకటేష్, నాగర్ కర్నూల్ డివిజన్ కార్యదర్శి గుంటి సాయిలు సాగర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మొహమ్మద్ దర్వేష్, కోశాధికారి అల్లం పల్లి రమేష్, నజీర్ అహ్మద్, ముబీన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

4 కలంజ్యోతి
మంగళవారం 01.07.2025 General News



# ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులపై దృష్టి సాదించాలి

**కలం జ్యోతి నర్సంపేట:** వరంగల్ జిల్లాలో ఉన్న గురుకుల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల లో శానిటేషన్ సమస్య అదే విధంగా కొన్ని గురుకులాలలో టాయిలెట్స్ ప్రాబ్లమ్స్ తో చాలామంది విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారు అదేవిధంగా డ్రైనేజ్ ప్రాబ్లం కూడా ఎక్కువ ఉంది . ఈ గురుకులాలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారు మరియు ఈ అద్దె భవనాలలో కాంపౌండ్ వాల్ ఉండడం లేదు ఈ యొక్క అద్దె భవనాలు ఊరు చివరలో పంట పొలాలలో ఉండడం వలన పాములు క్యాంపస్లలోకి రావడం వలన చాలామంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కారం చేయవలసిందిగా స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడేలా సిద్దు వరంగల్ కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు



# మహిళ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల నియామకం

## నియామక పత్రాలను అందించిన మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ..

**కలం జ్యోతి చెన్నారావుపేట:** చెన్నారావుపేట మండల మహిళ కాంగ్రెస్ నూతన కమిటీ ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ హాజరై నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు.. మహిళ కాంగ్రెస్ బ్లాక్ కార్యదర్శి గా మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మహిళ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షురాలుగా ఊడుగుల పద్మ లావుడ్యా శాంతి ప్రధాన కార్యదర్శి గా భూక్య మమత అనుముల సుకన్య కార్యదర్శులుగా దారవత్ సునీత నాగోతు శౌరి సహాయ కార్యదర్శిలుగా ఉప్పులుతుల లలిత ముదురు సుగుణ భూక్య సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కమిటీ లో అవకాశం ఇవ్వడానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల అధ్యక్షురాలు పద్మ కి ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులకు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..మండలంలో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు నర్సయ్య గౌడ్ మండల నాయకుడు మైబు సింగ్ రాథోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ తూటి పావని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష జిల్లా కో ఆర్డినేటర్ కోతి మమత సునీత రాధిక అనూష తదితరులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ టీఈఈపీ తైవాన్ ఇంటర్ షిప్ కు

# బీవీఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కెమికల్ విద్యార్థి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** బి వి రాజు సాంకేతిక విద్యా సంస్థ నందు కెమికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి శ్రీ కె. అనంతరావు తైవాన్ దేశంలోని లోని నేషనల్ చెంగ్ కుంగ్ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ TEEP తైవాన్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు బి వి రాజు సాంకేతిక విద్య సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియపరిచారు. విద్యార్థి శ్రీ అనంతరావు తన ఇంటర్న్‌షిప్ సమయంలో "రేడియేటివ్ కూలింగ్ మెటీరియల్స్, ఉత్ప్రేరకము మరియు CO సెపరేషన్పొరల పై దృష్టి సారించిన అధునాతన పరిశోధన ప్రాజెక్టులలో" పాల్గొంటారు. ఇంటర్న్‌షిప్ జూలై నెల 1, 2025 వ తేది నుండి మొదలై సెప్టెంబర్ 30, 2025 వరకు ఇంజనీరింగ్ సైన్స్ విభాగంలో జరుగుతుంది మరియు నెలవారీ స్టయిఫండ్ వేతనం క్రింద NT$15,000 ఇవ్వబడుతున్నాదని వారు తెలియపరిచారు

శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ శ్రీ కె. వి. విష్ణు రాజు గారు, వైస్ చైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజ గోపాల్ గారు, సెక్రటరీ శ్రీ ఆదిత్య విసం గారు విద్యార్థి శ్రీ అనంతరావు అభినందించారు.



సంస్థల చైర్మన్ శ్రీ విష్ణు రాజు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంప్రదాయ కోర్సెస్ అయన కెమికల్ మెకానికల్ సివిల్ ఎలక్ట్రికల్ వంటి కోర్సులకు తమ కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇటువంటి మంచి అవకాశాలు తమ కళాశాలకు వస్తున్నాయని అన్ని కోర్సులకు తమ కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మంచిగా కష్టపడి పనిచేసేటటు వంటీ అధ్యాపక బృందం వలన ఇది సాధ్యపడిందని చెప్పారు.

ఈ అభినందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ దృడాక్టర్ లక్షి ప్రసాద్ రీసెర్చ్ డీన్ డాక్టర్ రాజు ఎడ్ల, కెమికల్ ఇంజనీరింగ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ బానూ రాధిక, అన్ని విభాగాల అధిపతులు, GSACTeam, కెమికల్ ఇంజనీరింగ్ ఫాకల్టీ, అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు శ్రీ అనంతరావు విజయానికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు మరియు అంతర్జాతీయ పరిశోధనా ప్రయత్నాలలో గొప్ప విజయాన్ని సాధించాలని తమ ఆశాభావాన్నితెలియ పరిచినారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ మేనేజర్ శ్రీ బాపిరాజు గారు, అసిస్టెంట్ మేనేజర్ సురేష్‌గారు, డీజీఎం శ్రీ కాంత రావు గారు పాల్గొని విద్యారికి అభినందలు తెలియపరిచారు

# దూపం, దీపం, నైవేద్యానికి దేవాలయాలకు మంజూరు1.61 కోట్లు


**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నియోజకవర్గంలోని దేవాలయాలకు రూ.1.61 కోట్ల మంజూరైనట్లు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. దేవాలయాల పునర్నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సంబంధిత మంత్రితో మాట్లాడి సీజీఎఫ్ కింద రూ.1.61 కోట్లు మంజూరు. తన విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి కూచుకుళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.



# సాంస్కృతిక శాఖ సలహాదారు గా దరువు అంజన్న నియామకం

## కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తా దరువు





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Culture Department – Constitution of an Advisory Committee with (20) Scholars, Eminent Artists and Literary Personalities as members to discuss on "Government Schemes - Social Development and Cultural Issues" - Orders - Issued.

YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (C&G) DEPARTMENT

G.O. Rt. No.196 Dated: 28.06.2025
Read:

From the Director, Department of Language and Culture, Hyderabad, Letter No.A1/880/2025, dt:16.06.2025.

*****

ORDER:

In the circumstances reported by the Director, Department of Language and Culture, Hyderabad in the letter read above and after careful examination of the matter, Government hereby constitute an Advisory Committee with the following Scholars, Eminent Artists and Literary Personalities to discuss on the social evils and bad practices and to suggest the steps and strategies to Government, to combat them by creating awareness to the Public through Culture, Art and Literature.

| Sl. No. | Name | Designation |
| --- | --- | --- |
| 1 | Prof. Kodanda Ram, Hon'ble MLC | Chairman |
| 2 | Dr. G. V. Vennela, Chairperson, Telangana Sanskruthika Sarathi | Member |
| 3 | Prof. Alekhya Punjala, Chairperson, Telangana Sangeetha Nataka Academy | Member |
| 4 | Sri Suddala Ashok Teja, Writer | Member |
| 5 | Sri B. Narsing Rao, Cinema | Member |
| 6 | Sri Jayaraj, Poet | Member |
| 7 | Sri Sanglshetti Srinivas, Writer | Member |
| 8 | Prof. Koyi Koteshwar Rao, Writer and Literary Critic | Member |
| 9 | Dr. Pasunoori Ravinder, Writer and Activist | Member |
| 10 | Sri Daruvu Ellanna, Artist | Member |
| 11 | Sri Anthadupula Nagaraju, Telangana Dhoom Dham | Member |
| 12 | Sri Epuri Somanna, Artist | Member |
| 13 | Ustad Dr. Chowdarapally Ravi Kumar, Oggu Traditional Artist | Member |
| 14 | Sri Nernala Kishore, Artist | Member |
| 15 | Sri Palle Narasimha, Artist, Prajanatyamandali | Member |
| 16 | Dr. Khaja Pasha, Theatre & Cinema | Member |
| 17 | Sri Yakub, Writer | Member |
| 18 | Sri Jukanti Jagannadham, Literary Personality | Member |
| 19 | Daruvu Anjanna, Artist | Member |
| 20 | [illegible], Director, Department of Language and Culture | Member/ Convenor |

(P.T.O.)

**కలంజ్యోతి కుత్బుల్లాపూర్:** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీ సహజం ఎమ్మార్వో

**కలంజ్యోతి, నాగారం:** ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని ఎంఆర్ఓ హరి కిషోర్ శర్మ అన్నారు. తాహసిల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ గా విధులు నిర్వహించిన మహమ్మద్ అల్లావుద్దీన్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ఏళ్ల సర్వీసులో అనేకమందికి సేవలందించి మంచి పేరు సంపాదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం తహసిల్దార్ జామీరోద్దిన్ డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం సీనియర్ అసిస్టెంట్ షఫీ జూనియర్ అసిస్టెంట్లు మహేశ్వరి రేణుక ఆసిఫ్ సతీష్ భూభారతీ ఆపరేటర్ సంజీవరెడ్డి సిబ్బంది రామ నరసయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రైల్ రోకోను ఎవరూ ఆపలేరు

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**కలంజ్యోతి, హైదరాబాద్:** ఎన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో కార్యక్రమం చేసి తీరుతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని చెప్పారు. తెలంగాణ జాగృతి, తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ (యూపీఎఫ్) ఆధ్వర్యంలో వచ్చే నెల 17న తలపెట్టిన రైల్ రోకోకు మద్దతుగా సింగరేణి జాగృతి రూపొందించిన పోస్టర్‌ను సోమవారం ఆమె తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం పోరాటాలతోనే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు వేర్వేరు బిల్లులు పాస్ చేసిందని చెప్పారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం కూడా చేయలేదని వివరించారు. బీసీ రిజర్వేషన్లు తేల్చకుండానే తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పార్టీల పరంగా అవకాశం కల్పించడం కాదు.. బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రైల్ రోకో కు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, బీసీ రిజర్వేషన్ల కల్పన, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.



# హైదరాబాద్ మెట్రోకు అంతర్జాతీయ పురస్కారం



**కలంజ్యోతి, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలుకు అంతర్జాతీయ పురస్కారం వరించింది. జర్మనీలోని హాంబర్గ్ లో ఇటీవల నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (యూఐటీపీ) అవార్డుల కార్యక్రమంలో ఆసియా పసిఫిక్ ప్రాంతానికి ఎల్అండ్ టీ మెట్రో రైల్ ప్రత్యేక గుర్తింపు పురస్కారాన్ని దక్కించుకుంది. రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) తోడ్పాటుతో, ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ 'ఆప్టిమైజ్డ్ మెట్రో ఆపరేషన్ ప్లాన్స్ లీడింగ్ టు ఇన్‌క్రీజ్డ్ రెవెన్యూ పర్ ట్రెయిన్' ప్రాజెక్టుకు ఈ పురస్కారం లభించింది. యూఐటీపీ నిర్వహించే ఈ పురస్కారాల కార్యక్రమం అర్బన్ మొబిలిటీని తీర్చిదిద్దుతున్న పరివర్తనాత్మకమైన ప్రాజెక్టులకు విశిష్ట గుర్తింపునిస్తోంది. గ్లోబల్ నెట్‌వర్క్ యూఐటీపీలో 100కు పైగా దేశాల నుంచి వివిధ ప్రజా రవాణా మాధ్యమాలకు చెందిన 1,900 ఆర్గనైజేషన్లకు సభ్యత్వం పొందాయి. 2025 ఎడిషన్‌లో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామి ట్రాన్సిట్ ఆపరేటర్ల నుంచి 500 పైగా ఎంట్రీలు వచ్చాయి. ఆపరేషనల్ ఎక్సలెన్స్ కేటగిరీలో హైదరాబాద్ మెట్రో సంస్థ సమర్పించిన ఎంట్రీకి టాప్-5 ఫైనలిస్టుల షార్ట్ లిస్టులో చోటు దక్కింది. డేటా, సమర్థత ఆధారిత విధానాలకు గాను ప్రత్యేక గుర్తింపు లభించింది.



## నాగారం సీఐగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

**కలం జ్యోతి నాగారం:** నాగారం మండల నూతన సిఐగా డి నాగేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలు జూదం గంజాయి అక్రమ ఇసుక రవాణా వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు గతంలో సిఐగా విధులు నిర్వహించిన రఘువీర్ రెడ్డి హైదరాబాద్ ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారని తెలిపారు

# ఇకపై ఆర్టీసీలో డిజిటల్ పేమెంట్స్

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఆర్టీసీలో ఇకపై డిజిటల్ పేమెంట్స్ ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీలో అధునాతన సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. పెరుగుతున్న సాంకేతిక ఉపయోగించుకొని డిజిటల్ పేమెంట్స్ ద్వారా బస్సులో ప్రయాణం చేసేవారు టికెట్ లావాదేవీలు జరుపుకునే విధంగా కొత్త కార్యక్రమం తీసుకున్నట్లు వివరించారు. గత మూడు 3 నెలలుగా హైదరాబాద్‌లో 20 శాతం డిజిటల్ పేమెంట్స్ పూర్తి చేశామన్నారు. సోమవారం ముషీరాబాద్ ఆర్టీసీ డిపోను మంత్రి పొన్నం సందర్శించారు. అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తున్న డిజిటల్ పేమెంట్స్ ను పరిశీలించారు. డిజిటల్ పేమెంట్స్, ప్రయాణికుల వివరాలు, హెడ్ ఆఫీస్ కనెక్టివిటీ తదితర సాంకేతికత గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సేవలు కొత్త కాలనీలకు విస్తరిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కొత్త కాలనీలకు ఓఆర్ఆర్ లోపల బస్సు రూట్లో ఏర్పాటు చేసి ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల బస్సుల్లో డిజిటల్ పేమెంట్ పూర్తయ్యాయని అన్నారు. దాని డేటా హెడ్ ఆఫీస్‌లో వెంట వెంటనే అప్డేట్ అవుతుందన్నారు. ఆ బస్సులో ఎంతమంది ఉన్నారు? ఎంత ఆదాయం వస్తుంది? అనే విషయం హెడ్ ఆఫీస్‌లో డేటా వస్తుందన్నారు. ఢిల్లీ మాదిరి ఇక్కడ కాలుష్యం ఉండకుండా తెలంగాణలో ఈవీ పాలసీ తీసుకొచ్చినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈవీ వాహనాలు అమ్మకం జరుగుతోందని వివరించారు. చాలా కాలం తర్వాత ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఈవీ, సీఎన్‌జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# రాత్రి అయితే వైద్యం కరువే..

## మల్యాల పీహెచ్సీలో అందుబాటులో లేని సిబ్బంది

**కలంజ్యోతి, మల్యాల:** మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం రాత్రి సిబ్బంది అందుబాటులో లేరు. వివరాల్లోకి వెళ్తే .. పొన్నం శ్రీనివాస్ షాప్ క్లోజ్ చేస్తున్న సమయంలో ఎడమ కాలుకు గాయమై రక్తస్రావం కాగా, రాత్రి 8:05 నిమిషాలకు మల్యాల ఆస్పత్రికి చేరుకున్నాడు. అక్కడ ఆస్పత్రికి తాళం వేసి ఉంది. ఆస్పత్రిలో సమయానికి వాచ్మెన్,సిబ్బంది ఎవరూ లేకపోయారు. ఆస్పత్రి ప్రాంగణంలో 108 వాహనం ఉన్నా.. సిబ్బంది అందుబాటులో లేరు. గత్యంతరం లేక తమ సొంత వాహనంలో జగిత్యాల ఆస్పత్రికి తీసుకెళ్లారు.

Cinema
కలంజ్యోతి
మంగళవారం 01.07.2025

# ఆ సమయంలో మృణాల్ స్వీయ నిర్బంధం



తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఈ అమ్మడు ప్రస్తుతం అర డజనుకు పైగా సినిమాలు చేస్తోంది. కేవలం తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీ, తమిళ్ సినిమాల్లోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగు లో ఈమె నటిస్తున్న డెకాయిట్ సినిమా కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అడవి శేష్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమా ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఈమె అల్లు అర్జున్ సినిమాలో ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాతోనూ మృణాల్ ఠాకూర్ రాబోతుంది. మెయిన్ హీరోయిన్‌గా దీపికా పదుకునే హీరోయిన్‌గా నటిస్తుండగా, కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించబోతుంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. గతంలో కాస్త లావుగా, బొద్దుగా ఉన్న మృణాల్ ఠాకూర్ ఇప్పుడు సన్నగా నాజూకుగా కనిపిస్తూ ఉంటుంది. అందుకోసం చాలా కష్టపడాల్సి వస్తుందని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వర్కౌట్స్, డైట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను డైట్ చేసేందుకు చాలా కష్టపడుతాను అంది. అంతే కాకుండా తనకు తాను చాలా కండీషన్స్ పెట్టుకుంటాను అంది. ముఖ్యంగా ఇంట్లో ఏదైనా ఇష్టమైన వంట చేస్తున్న సమయంలో నన్ను నేను రూమ్‌లో నిర్బంధించుకుంటాను. ఆ సమయంలో నన్ను నేను కంట్రోల్ చేసుకోవడం కోసం చాలా కష్టపడుతాను అని గట్టిగా నవ్వేసింది. మృణాల్ మాత్రమే కాకుండా చాలా మంది హీరోయిన్స్ అందం కాపాడుకోవడం కోసం, బరువు పెరగకుండా ఉండటం కోసం ఇష్టమైన ఆహారం తీసుకోకుండా దూరంగా ఉంటారు. మృణాల్ ఠాకూర్ ఇష్టమైన ఆహారంకు దూరంగా ఉండటం మాత్రమే కాకుండా ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. జిమ్‌లో ఈమె చేసే వర్కౌట్ ఫోటోలు, వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం.